# నవజీవన మార్గమునకు సోపానాలు



నేను ఇక్కడ ఎందుకు ఉన్నాను?. నా జీవితములో ఏదో కోల్పోతున్నానను తలంపు నాకెందుకు వస్తోంది?. ఇప్పటివరకు నాకు తెలిసినది, లభించినదిగాక జీవితమునకు మరింకనూ పరమార్థము ఉన్నదా?. నేను మరణించిన తరువాత ఏమౌతుంది?.

ఒకప్పుడు, నీవు ఈ ప్రశ్నలను గూర్చి తప్పక యోచించియుంటివి; బహుశా పై ప్రశ్నలలో ఒకదానితో ప్రస్తుతం నీవు సతమతమౌతూండవచ్చు. ఒకదశలో ఈ ప్రశ్నలకు నీకు జవాబు దొరికినట్లుగానే నీవు తలంచి యుండవచ్చు. ఐనప్పటికీ సంతృప్తికరమైన జవాబు దొరకలేదన్న భావన మాత్రం అంతముకాలేదు. ఏదో కోల్పోతున్నావు, అయితే జీవితంలో ఏమి కోల్పోతున్నావో దానిని ఎక్కడ కనుగొనగలననునది మాత్రం నీకు తెలియుటలేదు. ఏదో లోటు మనలో ఉందని తెలుస్తూనేయున్నదిగాని, ఆ లోటును పూర్తిచేయుట ఎలా అనునది మాత్రం నీకు తెలియుట లేదు. ప్రతి అనుభవమూ, ప్రతి అనుబంధమూ ఆయా ప్రశ్నలకు లభించుచున్న జవాబులు పరికిస్తే నీకు శూన్యమే గోచరమౌతోంది. కావున, నీవు నిరంతరము జవాబు కొరకు ఎదురుచూస్తూ నీ ప్రయత్నములతో అన్వేషిస్తూనే యున్నావు.

నీవు కోల్పోతున్నది "ఏమిటి" అనునది అసలు విషయము కాదు గాని, నీవు "ఎవరిని" కోల్పోతున్నావు అనునదియే అసలు విషయము. అదియే "దేవుడు" ఎవరు(?) అను (విషయము) సత్యము.

దేవుడు నిన్ను సృష్టించెను. ఆ సమయములో తాను మాత్రమే పూరించగలిగిన ఒక స్థలమును ఆయన నీలో ఏర్పరిచెను - ఆ స్థలము ఆయన కొరకు ఎదురుచూచుచున్నది.

దేవుడు అంటే (తత్వజ్ఞాని) వేదాంతము కాదు. దేవుడు అంటే ఊహాజనితమైన కల్పన కాదు. ఆయన సమస్తమును (సృష్టించిన) సృష్టికర్త. ఆయన నిన్ను ఎంతగానో ప్రేమించుచున్నాడు. ఆయనకు నీ జననము నుండి నేటివరకు నీ జీవితములోని ప్రతివిషయము తెలుసు, నీ వ్యక్తిగత (జీవిత) సంగతులే గాక, నీ భవిష్యత్తులో ఏమి జరుగునో

ఏమి సంభవించునో కూడా ఆయన ఎరుగును. నీ హృదయాలోచనలు తలంపులు కూడా ఆయన ఎరుగును. నీ తలవెంట్రుకలను కూడా ఆయన లెక్కించగలడని దేవుని ధర్మశాస్త్రము (బైబిల్) చెబుతున్నది.

నీవు దేవునినుండి వేరుచేయబడియుండుటే నీ హృదయంనందు ఏర్పడిన శూన్యతకు, ఏదో కోల్పోతినను నీ భావనకు కారణము. ఈ ఎడబాటు పాపమువలన ఏర్పడెను. ఈ "అనర్ధదాయకమైనది" చెడుతలంపులకు, అక్రమకార్యాలకు, స్వార్థమునకు మూలమైయున్నది. ఈ ఎడబాటుకు, అనర్థాలకు పాపము ఎలా కారణమైనదో ఇక్కడ తెలుపబడినది.

ఆదిలో దేవుడు ఆదాము, హవ్వ అను స్త్రీ పురుషులను మానవులలో ప్రప్రథమంగా సృష్టించెను. వారు దేవునితో సహవాసమును సంపూర్ణముగా అనుభవించితిరి. అవసరతలన్నీ తీర్చబడిన (ఏదేను అనబడు) ఒక చక్కని తోటలో పవిత్రమైన సంతోషకరమైన జీవితమును జీవించుచూ దేవునితో సహవాసము కలిగి ఆయనతో నడిచెను. అయితే వారు ఆ తోటలోని మంచి చెడ్డల తెలివినిచ్చే ఒక వృక్షఫలమును మాత్రం తినరాదని ఆదాము హవ్వలకు దేవుడు కట్టడను విధించెను. అప్పటి వరకు ఆదాము, హవ్వలు మంచిని మాత్రమే ఎరిగియున్నారు, అయితే చెడును గూర్చి తెలిసికొనుట బాధకు కారణమగునని దేవుడు ఎరిగియున్నందున ఆదాము-హవ్వల పట్ల తనకు గల ప్రేమనుబట్టి దేవుడు మంచిచెడ్డల తెలివినిచ్చే ఫలమును తినవద్దని కట్టడ ఏర్పరచెను. ఇట్టి కట్టడ ఏర్పరచినప్పటికినీ, తనకు లోబడి ఉండుట, ఉండకపోవుట అనునది వారే నిర్ణయించుకొనే స్వేచ్ఛగలిగిన వారిగా దేవుడు వారిని సృజించెను. దేవుడు నిషేధించిన ఆ ఫలమును తిని వారు దేవునికి అవిధేయులైరి, ఫలితంగా పాపము వారి హృదయములోనికి ప్రవేశించినది. దేవునికి పాపముతో ప్రమేయములేదు, వారి పాపము దేవుని నుండి వారిని వేరుపరచినది.

ఆదాము, హవ్వల వారసులుగా ఈ లోకములో జన్మించిన

మానవులు- తన పితరుల పాపపుస్వభావమును కూడా వారసత్వముగా పొందితిరి. మంచిని చేయవలెనన్న కోరికతో ఈ లోకములో అడుగు పెట్టుటకు బదులుగా మనలో ప్రతిఒక్కరము చెడుపట్ల సహజమైన అపేక్షతోనే ఈ లోకములో జన్మించుచున్నాము. మనము వయసులో పెద్దవారమయ్యే కొద్దీ వ్యక్తిగతంగా పాపమును (చేయుచూ) ఎన్నుకొని దేవుని (నిబంధన)కి అవిధేయులమౌచున్నాము. పాపము కంటికి కనిపించేదిగా ఉన్ననూ, లేకున్ననూ అది ఎల్లప్పుడూ మనలను దేవుని నుండి వేరుపరుస్తూ ఉంటుంది. పాపమునకు (జీతము) శిక్ష మరణము మరియు దేవుని నుండి నిత్యఎడబాటుయే.

దేవుడు మనలను ఎంతో ప్రేమించుచున్నాడు. అందుచే పాపమువలన ఏర్పడిన అగాధమును తొలగించుటకు ఆయన ఒక మార్గమును కలుగచేసెను. మన పాపములకు పరిహారం చెల్లించుటకు గాను దేవుడు తన ఏకైకకుమారుడైన యేసును ఒక మానవమాత్రునిగా జీవితము గడిపి సిలువ మరణమొందుటకు ఈ లోకమునకు పంపెను. పాపమునకు జీతము మరణము!. యేసుక్రీస్తు పాపరహితుడైనందు-వలన ఆయన ఇతరుల పాపములకు పరిహారము చెల్లించగలిగెను. అందుకుగాను, ఆయన కలువరి సిలువలో మన (స్థానములో) పాప పరిహారము కొరకు మరణించెను. సిలువపై మరణించిన మూడు రోజుల తరువాత క్రీస్తు మృతులలో నుండి పునరుత్థానుడై ఈ భూమిపై మరియొకసారి సంచరించెను. ఆయన పునరుత్థానుడైన తరువాత ఆయనను చూచిన వందలాది మంది ప్రజలు ఈ అద్భుత వాస్తవమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. ఇపుడాయన పరలోకములో దేవునితో నివసిస్తున్నాడు

అయితే క్రీస్తుమరణమును గూర్చి తెలిసికొనుట మాత్రమే చాలదు. క్రీస్తు సర్వమానవాళి పాపపరిహారార్థమై మరణించినందువలన మరిక ఏమాత్రము దేవునితో మనకు ఎడబాటు ఉండదని భావము కాదు. అయితే మొదటిగా ప్రతిమానవుడు తన పాపక్షమాపణనొందుటకు దేవుని యొద్దకు తప్పకరావలసియున్నది.

దేవుని సమీపించి నీవు పాపక్షమాపణను ఏవిధంగా పొంద గలవు?. ఇందుకుగాను, నీవు అనుసరించవలసిన మార్గమును దేవుని ధర్మశాస్త్రము (బైబిల్)లో సిద్ధపరచియుంచెను. అందులోని ప్రతి ఉపదేశమును నీవు మనఃపూర్వకముగాను, నమ్మకముగాను అనుసరించినట్లైతే ఆయన అనుగ్రహించిన క్షమాపణను పొందితివను నిశ్చయతను దేవుడు నీకు దయచేయును. ఈ అనుభవమే "రక్షణ". నీ జీవితములో రక్షణ చోటుచేసుకున్న వెనువెంటనే దేవునికిని, నీకును మధ్య ఎడబాటు, నీ హృదయములోని శూన్యత తొలగింపబడును. నీవు పరిపూర్ణునిగా ప్రేమానుభవమును నొందుదువు. నీ హృదయము సమాధానముతో నింపబడును. నీవు దేవునిపట్ల, నీ తోటివానిపట్ల ప్రేమ కలిగియుందువు. తమ జీవితములలో సమూల మార్పునొంది, దేవుడు దయచేసిన క్షమాపణను అనుభవించిన అనేకమంది జీవితములు ఈ సత్యమునకు నిదర్శనమై నిలిచినవి.

దేవుడు అనుగ్రహించు క్షమాపణను నీవు పొందుటకు ఏమి చేయవలెనో ఈ క్రింద తెలుపబడినది.

**నీ అవసరతలు ఒప్పుకొనుట:** నీవు పాపము చేసితివని ఒప్పుకొని నీకు దేవుని సాయమవసరమని గ్రహించు. "అందరునూ పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు". (రోమా 3:23) అని బైబిల్ గ్రంథము మనకు బోధించుచున్నది. "దేవా, పాపినైన నన్ను కరుణించుమని" ఒకడు తన అవసరతను గుర్తెరిగి చేసిన ప్రార్థన "లూకా 18:13"లో వ్రాయబడినది.

**పాపమును ఒప్పుకొని పశ్చాత్తాపపడుట:** నీవు చేసిన ప్రతి పాపమును దేవుని యెదుట ఒప్పుకొని నీ పాపములను క్షమించుమని పశ్చాత్తాపముతో దేవుని వేడుకొనుము. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడునూ నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:9). "మీ పాపములు

తుడిచి వేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి" (అపొస్తలుల కార్యములు 3 : 20) అని దేవునివాక్యము బోధించుచున్నది.

**నీ గతకాలపు పాపపు జీవితమును విడిచిపెట్టుడి:** దేవుని సహాయముతో మునుపటి నీ జీవితములోని పాపపుస్థితికి దూరంగా ఉండబోతున్నాని నిశ్చయించుకొనుము. "భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను. దుష్టులు తమ తలంపులను మానవలెను. వారు యెహోవా వైపు తిరిగిన యెడల ఆయన వారియందు జాలిపడును, ఆయన బహుగా క్షమించును. (యెషయా 55:7)లో మనము చూడగలము. ఇది ఆయన వాగ్దానము.

**యేసుక్రీస్తును విశ్వసించుము:** మొదటిగా, క్రీస్తు నీ పాపముల నిమిత్తము మరణించి, పునరుత్థానుడై లేచి నేటికీ సజీవుడైయున్నాడని నీవు విశ్వసించవలెను. పైన పేర్కొనబడిన ఉపదేశములను నీవు యదార్ధముగానూ, మనస్పూర్తిగానూ అనుసరించినట్లయితే దేవుడు నీ ప్రార్ధన ఆలకించి, అంగీకరించి నిన్ను రక్షించునని విశ్వసించుము. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." (యోహాను 3:16).

**యేసుక్రీస్తును నీ హృదయములోనికి, నీ జీవితములోనికి ఆహ్వానించుము:** ఈ ఉపదేశములను అంగీకరించి నిన్ను నీవు ఆయనకు లోబరచుకొని, పరిపూర్ణమైన నిజాయితీతో హృదయపూర్వకముగా ఆయనను చేరవచ్చినట్లయితే ఇప్పడే నీవు దేవుని బిడ్డవగుదువు. నీ హృదయాంతరంగముల నుండి ఇటువంటి ఒక ప్రార్ధనను నీవు ప్రార్ధించు.

"ప్రియమైన దేవా, నన్ను ప్రేమించుచున్నందుకు నీకు వందనములు. నీ కుమారుడైన క్రీస్తు నా నిమిత్తమై మరణించెనని, నేడు ఆయన సజీవుడైయున్నాడని నమ్ముచూ నేను నీ యొద్దకు

వచ్చుచున్నాను. నేను పాపము చేసియున్నాననియు, నా పాపములు నీకు విరోధముగాయున్నవనియూ నేను ఎరిగియున్నాను. నేను నా పాపముల నుండి తొలగి, ఇక ఎన్నటికీ ఆ పాపపు మార్గమునకు తిరిగి వెళ్ళకూడదని నేను నిశ్చయించుకున్నాను. నేనిప్పటివరకు చేసియున్నట్టి నా దుష్క్రియలను బట్టి మరియు దుష్టతలంపులను బట్టి నన్ను క్షమించు. నా జీవితములోనికి నీవు రావలెననియు నా ప్రభువుగాను, రక్షకునిగాను నీవు ఉండవలెననియు నేను నిన్ను వేడుకొనుచున్నాను. నీ నిమిత్తము జీవించవలెనని తీర్మానించుకొంటిని. నా శేష జీవితకాలమంతయూ నీవు దారిచూపి నన్ను నడిపించుమని వేడుకొనుచున్నాను. ఈ దినము నుండి నీకు విధేయుడనై నిన్ను సంతోషపరచునట్లు నాకు సహాయ పడుము. నా ప్రార్థన ఆలకించి జవాబిచ్చినందుకు నీకు వందనములు. క్రీస్తునామమున అడుగుచున్నాను, ఆమెన్.

**నీవు రక్షణనొందియున్న సంగతిని దేవుడు నీకు తెలియ జేయును:** "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చుచున్నాడు." (రోమా 8:16) అని బైబిల్ చెబుతున్నది. రక్షణ వలన సంతోషమును, స్వాతంత్ర్యమును నీవు అనుభవించుదువు. హృదయవేదన, శూన్యత మరియు అపరాధభావన స్థానములో సంతృప్తి, ఆనందము చోటు చేసుకొనును.

నీ పాపములు క్షమించబడినవని నీవు దేవునిచే తెలియ పరచబడినపుడు, నీకును దేవునికి మధ్యగల ఎడబాటు తొలగును. అయితే, తదనంతరము నీవు చేయవలసిన పని ఏమిటి?

**దేవుని గ్రంథమైన బైబిల్‌ను సంపాదించుకొనుము:** క్రొత్తనిబంధన గ్రంథములోని యోహాను సువార్తనుండి బైబిల్‌ను చదువుము. మనము ఆయనతో కలసి ఉండేలాగున మార్గము ఏర్పరచేందుకుగాను క్రీస్తు ఎలా మరణించెనో, ఈ లోకములో ఆయన గడిపిన జీవితమును గూర్చి నీవు తెలిసికొందువు.

**దేవునితో సంభాషించుటనారంభించు:** ప్రతిదినము ఆయన నీతో నడవాలని నీ మాటలు వినాలని కోరుచున్నాడు. నీ స్నేహితులతో మాటలాడు రీతిగా నీవు ఆయనతో ప్రార్థన ద్వారా మాటలాడవచ్చును.

**(నిజ) క్రైస్తవులైన స్నేహితుల కొరకు అన్వేషించు:** నామకార్థ క్రైస్తవులను గాక, తమ జీవితములను క్రీస్తుకు సమర్పించిన నిజ క్రైస్తవుల సహవాసం ఆత్మీయబలమునకు, ప్రోత్సాహమునకు మూలాధారమగును

**దేవుని కొరకు సదా జీవించవలెనన్న ఉద్దేశమును కలిగియుండు** : దేవునితో నీకుగల సంబంధమును కాపాడుకొనుటకు తక్కినవాటి కంటెనూ దేవుని తోడి సహవాసమునకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ప్రత్యేక శ్రద్ధ కలిగియుండు. పాపము చేయుట ద్వారా దేవుని నుండి వేరగుటకు, తద్వారా తిరిగి ఆయనకు దూరస్థుడవగుటకు అవకాశమున్ననూ, తప్పనిసరిగా అట్లు జరగవలసిన నియమములేదు. రక్షణలో నిలిచి యుండవలెనన్న గాఢమైన నీ కోరికనుబట్టి నీవు రక్షణలో నిలిచి యుండుటకు ఆయన నీకు సహాయము చేయును.

**నీ రక్షణను గూర్చి ఇతరులకు తెలియచేయుము** : నీ జీవితములో దేవుడు చేసిన గొప్పకార్యములను నీ సన్నిహితులతోను, స్నేహితులతోను పంచుకొనుము.

మాకు కూడా (మీ) నీ రక్షణానుభవమును తెలియజేయుచూ ఈ క్రింది చిరునామాకు వ్రాయగలరు. దేవునితో నీ "నవజీవన మార్గము"లో మరింతగా సహాయపడుటకు మావద్ద ఉచితముగా సువార్త పత్రికలు లభ్యమగుచున్నవి.

TE 1

"నీ వాక్యమే సత్యమైనది."

(When writing to the church please write in English)
***APOSTOLIC FAITH CHURCH***
6615 S.E. 52nd Avenue, Portland, Oregon 97206, U.S.A.



GOODNEWS Graphics VJA. Cell : 9440112207